

# 'దళిత' సమస్య పరిష్కారానికి



# బుద్ధుడు చాలడు!



# అంబేద్కరూ చాలడు!



# మార్క్సు కావాలి!

అనుబంధం:

## 'కులాల' గురించి మార్క్సు అవగాహన

రంగనాయకమ్మ

# ‘దళిత’ సమస్య పరిష్కారానికి,
# బుద్ధుడు చాలడు!
# అంబేద్కరూ చాలడు!
# మార్క్సు కావాలి!

## రంగనాయకమ్మ

స్వీట్ హోమ్ పబ్లికేషన్స్
76, లేక్‌సైడ్ కాలనీ, జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

"దళిత సమస్య
పరిష్కారానికి
..................."

పేజీలు : 344
[రాయల్ సైజులో,
హార్డ్ బౌండ్‌తో]
ధర : 70 రూ.లు

రచనా కాలం:
1999 సెప్టెంబర్ నించీ,
2000 సెప్టెంబర్ వరకూ.

ఈ వ్యాసం 'ఆంధ్రజ్యోతి' వారపత్రికలో,
3.12.1999 సంచిక నించీ,
17.11.2000 సంచిక వరకూ వచ్చింది.

ప్రచురణ కాలాలు :
2000 నవంబరు నించీ,
2010 మార్చి వరకూ,
8 ముద్రణలు పడ్డాయి.
**9**వ ముద్రణ : **2011** డిసెంబరు

కంపోజింగ్ & పేజ్ మేకప్:
**ఎమ్.శారద**

ముద్రణ:
**చరితా ఇంప్రెషన్స్**
1-19-1126/బి
ఆజామాబాద్ ఇండిస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 500 020

బైండింగ్ :
**వై.వి. రెడ్డి బైండింగ్ వర్క్స్**
మూసారాంబాగ్, హైదరాబాదు - 36.

ప్రతులకు :
అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు,
**విజయవాడ-520 002.**
[ఫోన్: 0866 - 2431181]

**రంగనాయకమ్మ** అడ్రసు:
76, లేక్‌సైడ్ కాలనీ
( దుర్గం చెరువు దగ్గిర )
**జూబ్లీహిల్స్ పోస్టు**
**హైదరాబాదు -500 033.**

# విషయ సూచిక


పేజీ

**ముందు మాట** **8**

**1.** అంబేద్కర్ ప్రకారం
**'కులాలు' ఎలా పుట్టాయి? ........................ 11**

1) చాతుర్వర్ణాలు - పేజీ 14

2) ప్రజలు, ఎవరి కులాల్ని వాళ్ళే పెట్టుకున్నారు! - 19

3) 'సతీ సహగమనం' ఎలా ప్రారంభమైంది? - 21

4) వర్ణాలకూ, కులాలకూ తేడా! - 25

**2.** అంబేద్కర్ ప్రకారం
**'శూద్ర వర్ణం' ఎలా పుట్టింది? ..................... 30**

1) శూద్రులూ క్షత్రియులే! - 35

2) శూద్రులు సూర్య వంశస్థులు! - 39

3) ఆ శూద్రులు వేరు! - 42

4) సేవక వర్ణం లేకుండానే అగ్ర కులాలు వుంటాయా? - 43

5) 'వంశాల' చుట్టూ తిరిగే పరిశోధన! - 44

**3. 'బ్రాహ్మణ' సాహిత్యమా,**
**'భూస్వామ్య వర్గ' సాహిత్యమా? .................. 48**

1) మత కర్మకాండలపై తన్మయత్వం! - 50
(1) జంధ్యం - 51 (2) కలి యుగం - 52

2) 'ఆడ దేవతల' చిక్కుముడి - 54

3) 'భారతం' కవి సత్యవంతుడా, డాబులవాడా? - 55

4) మత సాహిత్యం మీద కొన్ని విమర్శలు - 57


➔

**4. హిందువులూ-అస్పృశ్యులూ ...................... 58**

1) హిందువులు, అస్పృశ్యత ని ఇలా పాటిస్తారు! - 62

**5.** అంబేద్కర్ ప్రకారం

**అస్పృశ్యత 'ఎలా' ప్రారంభమైంది? ................ 69**

1) తెల్లనివన్నీ పాలు కావు;

'పరిశోధనలు'గా కనపడేవన్నీ పరిశోధనలు కావు! - 73

**6.** అంబేద్కర్ ప్రకారం

**అస్పృశ్యత 'ఏ కాలంలో' ప్రారంభమైంది? .......... 75**

**7. 'అస్పృశ్యత' కావాలా, 'బానిసత్వం' కావాలా? ...... 82**

**8. అస్పృశ్యత గురించి 'హిందూమత సంస్కర్తలు' ...... 89**

1) వివేకానందుడు - 90

2) గాంధీ - 93

3) రాధాకృష్ణన్ - 94

4) సంస్కరణ సంఘాలు - 95

**9. 'మహాత్ములు' ఉంటారు, జాగ్రత్త! ................ 97**

1) రిజర్వేషన్ ప్రయత్నాల ప్రారంభం - 98

2) 'డిప్యూటీ మహాత్ములు' కూడా ఉంటారు, జాగ్రత్త! - 106

3) 'మహాత్ముడి' గురించి ఇంకా! - 110

(1) గాంధీగారి 'హరిజన సేవా సంఘం' - 111

**10. అస్పృశ్యుల స్థితి గతులు ............................117**

→

**11. 'దళిత' ఉద్యమాలు కొన్ని ........................ 123**

1) రహదారి కోసం పోరాటం - 123

2) దాదర్ చెరువు సంఘటన - 124

3) మనుస్మృతిని తగలబెట్టడం - 125

4) కాలారాం దేవాలయ ప్రవేశం కోసం పోరాటం - 125

5) మురికి పనులు చెయ్యడానికి నిరాకరించడం - 126

6) దళితుల డిమాండ్లు - 129

**12. 'శ్రమ విభజనే' కాదు,**
**'శ్రామికుల విభజన' కూడా**
**అన్ని దేశాల్లోనూ వుంటుంది! ............... 130**

1) 'కుల విధానం' మీద అంబేద్కర్ వ్యాఖ్యలు కొన్ని - 135

**13. 'కుల నిర్మూలన' లో చెప్పింది ఏమిటి? ............ 135**

1) హిందూమతాన్ని సంస్కరించడం ఎలా? - 136

2) మొదట ఉప కులాలు కలవడం ప్రమాదమా? - 138

3) 'కుల నిర్మూలన' అసాధ్యమా? - 142

(1) 'మేధావులు' అంటే ఎవరు? - 144

(2) మారడానికి ఏ కులమూ ఇష్టపడదా? - 145

**14.** అంబేద్కర్ ప్రకారం
**'ఆర్థిక దోపిడీ' నించి రక్షణలు! ................... 150**

1) అంబేద్కర్ 'స్టేట్ సోషలిజం!' - 161

2) 'ఆస్తి' విషయంలో గాంధీకీ, అంబేద్కర్‌కీ తేడా ఏమిటి? - 162

3) అంబేద్కర్ కోరే ఆదర్శ సమాజం - 165

→

**15. బుద్ధుడి సిద్ధాంతం ఏమిటి? ....................... 166**

1) బుద్ధుడి జననమూ, సన్యాసమూ - 166
2) బుద్ధుడి 'పరువు' తీసే కథలు! - 173
3) బుద్ధుడికి కలిగిన 'జ్ఞానోదయం' ఇదే! - 181
4) శుద్ధంగా, ధర్మంగా, శీలంగా! - 186
5) బుద్ధుడి మార్గం, దుఃఖాన్ని పోగొడుతుందా? - 191
6) హేతు వాదం 'ప్రకృతి' వరకేనా? - 194
7) శిష్యులు ప్రారంభం! - 198
8) సన్యాసి జీవితం శ్రమ దోపిడీ జీవితం - 199
9) 'ధనం'తో మదించిన శిష్యులు! - 200
10) నిరుపేద శిష్యులు - 205
11) ఏదీ మన స్వంతం కాదు, బానిసలు తప్ప! - 207
12) ఆహా! సన్యాసం ఎంత హాయి! - 208
13) బుద్ధుడి మహాపురుష లక్షణాలు! - 208
14) కుష్టు రోగి బతకడం ఎందుకూ? - 210
15) బుద్ధుడు గారడీలు చేస్తాడా? - 210
16) విందులే విందులు! కానుకలే కానుకలు! - 211
17) 'ఆస్తుల' కోసం మతాల మధ్య కలహాలు! - 213
18) బుద్ధుడి మీద విమర్శలు - 214
   (1) బుద్ధుడు పరాన్నజీవా? - 214
   (2) బుద్ధుడి 'అహింస' గురించి - 216
19) 'ఆహారం' విషయంలో అహింస - 217
20) బుద్ధుడి మెట్ట వేదాంతం - 220
21) ఎవరికి సాధ్యం? - 225
22) 'ఆస్తి' గురించి బుద్ధుడు ఏమంటాడు? - 225
23) మంచి సూక్తులు - 229

→

24) బౌద్ధం శూద్రులకు ఏం చేసింది? - 230

25) బౌద్ధం స్త్రీల కోసం ఏం చేసింది? - 231

26) బౌద్ధ ధర్మ సారాంశం - 234

**16. 'మార్క్సిజం' గురించి అంబేద్కర్ .................. 238**

1) 'బుద్ధుడూ-కార్ల్ మార్క్సూ' వ్యాసం ప్రారంభం - 238

2) అంబేద్కర్ ప్రకారం, మార్క్సిజం పనికిరానిది - 240

(1) బుద్ధుడి సిద్ధాంతం - 240; (2) మార్క్సు సిద్ధాంతం - 241

3) మార్క్సు చెప్పినవన్నీ బుద్ధుడే చెప్పేశాడు! - 246

(1) కమ్యూనిజానికి బుద్ధుడి మార్గం - 251

(2) కమ్యూనిజానికి మార్క్సు మార్గం - 254

4) అంబేద్కర్ ప్రకారం, కమ్యూనిజం పందుల సిద్ధాంతం - 268

5) ఎవరో ఎవరికో రాసిన ఉత్తరం! - 279

6) అంబేద్కర్ కి ఉన్న ఒక న్యాయమైన సందేహం - 280

**17. అంబేద్కర్ స్వంత ఆర్థిక శాస్త్రం .................. 283**

1) దళితుల 'రాజకీయాధికారం' దేని కోసం? - 286

**18. 'రాజ్యాంగ రచన' లో అంబేద్కర్ పాత్ర ఏమిటి? .... 290**

1) 'ఈ రాజ్యాంగం మహత్తరమైనది': అంబేద్కర్ - 299

2) తెలంగాణాలో మిలటరీ - 308

3) కాంగ్రెస్‌తో తెగతెంపులు - 312

4) 'ఈ రాజ్యాంగాన్ని తగలబెట్టాలంటే నేను ప్రథముణ్ణి': అంబేద్కర్ - 314

**19. అంబేద్కర్ 'మతం' మారారు .................... 316**

**20. 'అంబేద్కర్' ఏమిటి? ............................ 322**

**★ మొద్దుబారిన 'అస్పృశ్యతా' ఆయుధం .............. 332**

**★ 'కులాల' గురించి మార్క్సు అవగాహన .................. 335★**

# ముందు మాట

**ఇ**ది, బుద్ధుడి జీవిత చరిత్రో, అంబేద్కర్ జీవిత చరిత్రో కాదు. మార్క్స్ చరిత్ర అంత కన్నా కాదు. ఇది, 'దళిత-సమస్య'కు సంబంధించిన చర్చ. అది కూడా, అంబేద్కర్ రచనల ఆధారంగా చేసినది మాత్రమే.

అంబేద్కర్ రచనల్లో, 'దళిత' సమస్య మీదా, 'కుల విధానం' మీదా చర్చించిన అంశాలకు మాత్రమే నేను పరిమితమయ్యాను. శ్రమ విభజనా, శ్రామికుల విభజనా, పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక దోపిడీ - ఇవన్నీ, అంబేద్కర్ చర్చించినవే. ఇవన్నీ, దళిత సమస్యకూ, కుల విధానానికీ సంబంధించినవే. అందుకే ఆ అంశాలన్నీ, ఇందులోకి వచ్చాయి.

'రూపాయి' సమస్యా, 'భారీ యంత్ర విధానం' వంటి ఇతర సమస్యల మీద కూడా అంబేద్కరు రాశారు. కానీ, దళిత సమస్యకు సంబంధం లేని ఇతర విషయాలేవీ నేను ఇందులోకి తీసుకోలేదు.

'గాంధీ' గురించి కూడా, దళిత సమస్యకు సంబంధించినంత వరకే, అది కూడా అంబేద్కర్ చూపించినంత వరకే తప్ప, ఇతర విషయాలేవీ తీసుకోలేదు.

అంబేద్కర్ రచనలు ఇప్పుడు తెలుగులో 12 సంపుటాల వరకూ వున్నాయి. కానీ, 6వదీ, 10వదీ ఇంకా తెలుగులోకి రాలేదు. మిగిలిన 10 సంపుటాలూ తెలుగు పాఠకులకు అందుబాటులోనే వున్నాయి. ఏ సంపుటంలో ఏ రచనలు వున్నాయో చెప్పే వివరాలు, **7**వ సంపుటంలో వున్నాయి.

ఈ వ్యాసం కోసం నేను, అంబేద్కర్ రచనల మీద మాత్రమే ఆధారపడాలనుకున్నాను. కానీ, ఆయన సంపుటాల్లో దొరకని సమాచారం కోసం, 2,3 సందర్భాల్లో, ఆయన జీవిత చరిత్రలు రాసిన వారి పుస్తకాల నించీ 'కొన్ని మాటలు' తీసుకోవలసి వచ్చింది. ఆ వివరాలన్నీ ఆ సందర్భాల్లోనే ఇచ్చాను.

13వ సంపుటం ఇంకా తెలుగులోకి రాకపోయినా, 'రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్ర' కోసం, ఇంగ్లీషు సంపుటం నించి కొన్ని భాగాలు తెలుగులోకి సంక్షిప్తంగా తీసుకోవలసి వచ్చింది. అలాగే, తెలుగులోకి రాని 10వ సంపుటం నించి కూడా ఒక అంశం తీసుకోవలసివచ్చింది.

**ఇది పెద్ద వ్యాసమే. కానీ, చర్చించ వలసిన విషయాల్ని బట్టి, ఈ నిడివి తప్పలేదు.**

రంగనాయకమ్మ
13.10.2000

# ‘దళిత’ సమస్య పరిష్కారానికి, బుద్ధుడు చాలడు! అంబేద్కరూ చాలడు! మార్క్స్ కావాలి!

**అంబేద్కర్** గురించి నేను మొట్ట మొదటిసారి చదివింది, దాదాపు **35** ఏళ్ళ కిందట. ఆ పుస్తకం పేరు గానీ, ఆ రచయిత పేరు గానీ, బొత్తిగా గుర్తు లేవు. పుస్తకం పూర్తయ్యేటప్పటికి, అంబేద్కర్ మీద ఇష్టమూ, ‘మహాత్మాగాంధీ’ మీద కోపమూ ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత కూడా అంబేద్కర్ రాసినవీ, ఆయన మీద రాసినవీ అప్పుడొకటీ ఇప్పుడొకటీ చదువు తూనే వున్నాను. గాంధీ మీద కోపం ఇంకా గట్టిపడుతూ వచ్చింది. అంబేద్కర్ మీద అయితే, క్రమంగా విమర్శలు ప్రారంభ మయ్యాయి. అంబేద్కర్ విషయంలో, కొన్ని విషయాల్లో ఆమోదానికీ, కొన్ని విషయాల్లో తిరస్కారానికీ, రెంటికీ కారణాలు వున్నాయి. తగిన కారణాలు వున్నప్పుడు, ఐక్యతా విమర్శా రెండూ కలిసి వుంటాయి.

అంబేద్కర్ రచనల్లో **10** సంపుటాలు ఈ మధ్యకాలంలో, తెలుగులోకి వచ్చాయి. దాదాపు ఆయన రాసిందంతా ఇప్పుడు తెలుగు పాఠకులు తెలుసుకోవచ్చు.

అంబేద్కర్ శైలి చాలా తేలికగా, సుఖంగా అర్థమయ్యేవిధంగా వుంటుంది. అనువాదం బొత్తిగా బాగా లేని సందర్భాల్లో తప్ప, లేకపోతే ఎక్కడా విసుగు పుట్టదు. విషయాలన్నీ తెలుసుకోదగ్గవీ, చర్చించదగ్గవీ కాబట్టి, ఆసక్తికరంగానే సాగుతాయి.

అంబేద్కరు ‘కులాల సమస్య’ మీద మాత్రమే రాసినట్టు మొదట్లో అనిపించేది. కానీ, అది నిజం కాదు. ఆయన ఇంకా అనేక విషయాల మీద రాసినట్టు ఆయన సంపుటాలు చూస్తే తెలుస్తుంది. ‘పేదరికం సమస్య’ కూడా ఆయన చర్చించిన అంశాల్లో వుంది. రాజకీయ సమస్యలూ, సాంఘిక సమస్యలూ, మత సమస్యలూ, భాషా రాష్ట్రాలూ, దేశ విభజనా వంటి ప్రత్యేక సమస్యలూ, గాంధీ జిన్నాల వంటి నాయకులూ వారి పార్టీలూ - వగైరా అనేకానేక విషయాల మీద ఆయన ఎంతో ఓపిగ్గా రాసినట్టు కనపడుతోంది.

ఆయన రచనా వ్యాసంగంలో అన్నిటి కన్నా చాలా ఎక్కువ కాలాన్ని తినేసిన విషయం, హిందూ మత గ్రంథాల మీద పరిశోధన. వేదాలూ బ్రాహ్మణాలూ వుపనిషత్తులూ పురాణాలూ స్మృతులూ ప్రబంధాలూ కావ్యాలూ - ఇవీ అవీ అని కాదు, హిందూ మత సాహిత్యాన్నంతా ఒక్క అక్షరం కూడా వదిలిపెట్టకుండా శోధించినట్టే కనపడు తోంది. ఈ సంగతి, ఆయన సంపుటాలన్నీ చూస్తే గానీ తెలీదు. దీని కోసం అంబేద్కరు పడ్డ కష్టాన్ని ‘గొడ్డు చాకిరీ’ అంటే తప్ప, ఇంకో మాటేదీ సరి పోదు. నిజానికి, ఈ మాట కూడా ఆ కష్టాన్ని చెప్పదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=981**

* * *

**Read other books of Ranganayakamma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=181**